# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## *3-జ్ఞానులు*

## (The Wise Men)



సమర్పించినవారు

# 3-జ్ఞానులు

(The Wise Men)



# 3-జ్ఞానులు (The Wise Men)

*మత్తయి 2:1-12*

దేవుడు దూరప్రదేశములోని వారికి యేసుయొక్క జన్మ శుభవార్తను పంపించాడు. దేవుడు తన దేవదూతలను పంపించలేదుగాని ఒక ప్రత్యేకమైన నక్షత్రం ద్వారా జ్ఞానులను యేసుయొద్దకు నడిపించాడు. ఆ జ్ఞానులు తమ ప్రయాణమును సిద్ధపరచుకొని తమతో కొన్ని బహుమతులను యేసుకు సమర్పించుటకు సిద్ధపరచుకొని బయలుదేరిరి.

జ్ఞానులు, ముఖ్యపట్టణమైన యెరూషలేమునకు వచ్చేంతవరకు ఎవరును బాలుడైన యేసు జన్మను గురించి ఎవరు వినలేదు. ఆనాటి రాజైన హేరోదు బాలరాజు యేసు జన్మవార్తను విని కలవరపడెను. ఈ బాలుడైన యేసు పెద్దవాడైన తరువాత తన రాజ్యాన్ని, సింహాసనాన్ని ఆక్రమిస్తాడని హేరోదు తలంచాడు. యేసు పరలోకరాజుగా వచ్చాడని హేరోదు తెలుసుకొనలేకపోయాడు. హేరోదు కపటముగా జ్ఞానులతో మీరు వెళ్ళి ఆ శిశువునుగూర్చి తెలుసుకొని మరల తనకు సమాచారము అందించినయెడల తానుకూడా వచ్చి ఆయనను ఆరాధించుదునని చెప్పాడు కానిహేరోదు యేసుబాలుని చంపుటకు ప్రయత్నాలు చేశాడు. హేరోదు అంత:పురమునుండి జ్ఞానులు బయటకు వచ్చినప్పుడు వారికి మొదటిగా చూచిన నక్షత్రం తిరిగి వారికి కనబడి బెత్లేహేములో యేసుబాలుడు ఉన్న స్థలము వరకు వారిని నడిపించి అక్కడ నిలిచిపోయెను. జ్ఞానులు ఆ ఇంటిలోనికి ప్రవేశించి బాలుడైన యేసు తన తల్లియైన మరియ ఒడిలో పొత్తిగుడ్డలతో ఉండుటచూచి బహుగా ఆనందించిరి. బాలుడైన యేసు తమకు సరిపోయిన రాజని ఆయనను ఆరాధించిరి. జ్ఞానులు ఆయనకు సాగిలపడి నమస్కరించి తాము తెచ్చిన బహుమతులను ఆయనకు సమర్పించిరి. ఈ బహుమతులు ఆయనకు సమర్పించిన దానినిబట్టి వారు యేసునుగూర్చి ఎంత గొప్పగా ఆలోచించారో తెలియజేయబడుచున్నది. అన్నిటికంటే కూడా వారు ఎక్కువగా యేసును ప్రేమించారు. ఆయన లోకరక్షకుడని నిజమైన రాజని వారు గ్రహించారు.

స్వప్నమందువారు హెచ్చరింపబడి హేరోదునొద్దకు పోకుండా వేరే మార్గములో తమ ఇండ్లకు వెళ్ళిపోయిరి.

ప్రార్థన

ప్రియమైన యేసు, నీవు మమ్మును రక్షించుటకు పుట్టావని మేము తెలుసుకొను చున్నాము. మీరు పరలోకమునుండి మాకొరకు పంపబడిన మంచి బహుమానమైయున్నారు. మేము మీద్వారా బహుమతులను పొందుచున్నాము. అదే సమయంలో మీరే మాకు గొప్ప బహుమానమని మేము జ్ఞాపకము చేసుకొనుచున్నాము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 14:6

"యేసు - నేనే మార్గమును, సత్యమును, జీవమును. నాద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు."

# ఒంటె



ఎడారులను దాటునప్పుడు చాలామంది ప్రజలు ఒంటెలపై ప్రయాణింతురు. ఈ ఒంటెలు నీరు త్రాగకుండా చాలాదూర ప్రయాణములు చేయగలవు కారణము అవి వాటి శరీరములో నీటిని నిలువ చేసుకొనగలవు. మృదువైన ఎడారి ఇసుకపై నడచుటకు వాటికి వెడల్పైన గిట్టలు ఉండును. అందువలన ఒంటెలకు 'ఎడారి ఓడ' అను పేరు గలదు.

యేసును దర్శించిన జ్ఞానులు ఈ ఒంటెలపైనే ప్రయాణించి యెరూషలేమునకు వచ్చిరి.



# కీర్తనలు 111:10

10 దేవుడంటే భయము, భక్తివుంటేనే జ్ఞానం
ప్రారంభం అవుతుంది. దేవుణ్ణి గౌరవించే ప్రజలు
చాలా జ్ఞానంగలవారు. శాశ్వతంగా దేవునికి స్తుతులు
పాడుతారు.



Translated by CLCI Bible College - Nidubrolu